జల్లంత కవ్వింత కావాలిలే... ఒళ్లంత తుళ్ళింత రావాలిలే... ॥ 2 ॥

ఉరుకులు పరుగులు.. ఉరుకు వయసు దుడుకు తనము నిలువదు...

తొలకరి మెరుపులా... ఉలికి పడిన కలికి సొగసు..

కొండమ్మ కోనమ్మ మెచ్చిందిలే.. ఎండల్లో వెన్నెల్లు తెచ్చిందిలే.. ॥ 2 ॥

వాగులు వంకలు.. గలగల చిలిపిగా పిలిచినా...

గాలులు వానలు చిటపట చినుకులే చిలికినా...

మనసు ఆగదు ఇదేమి అల్లరో... తనువు దాగదు అదేమీ తాకిడో...

కోనచాటు గుండుమల్లి పేనువల్లె ముద్దులాడి..

వెల్లడాయె.. కళ్ళులేని దేవుడెందుకో మరి..

జల్లంత కవ్వింత కావాలిలే... ఒళ్లంత తుళ్ళింత రావాలిలే... ॥ 2 ॥

ఉరుకులు పరుగులు.. ఉరుకు వయసు దుడుకు తనము నిలువదు...

తొలకరి మెరుపులా... ఉలికి పడిన కలికి సొగసు..

కొండమ్మ కోనమ్మ మెచ్చిందిలే.. ఎండల్లో వెన్నెల్లు తెచ్చిందిలే.. ॥ 2 ॥

సందులో రంగులే... నుసటిపై తిలకమే నిలపగా...

తెలి తెలి మంచులే.. తెలియని తపనలే తెలియగా..

వనదేవుడే కలాపి చల్లగా... వాయుదేవుడే ముగ్గేసి వెళ్లగా...

నీలికొండ గుండెలోని ఊసులన్ని తెలుసుకున్న..

కొత్తపాట పుట్టుకొచ్చె ఎవరికోసమో...

జల్లంత కవ్వింత కావాలిలే... ఒళ్లంత తుళ్ళింత రావాలిలే... ॥ 2 ॥

ఉరుకులు పరుగులు.. ఉరుకు వయసు దుడుకు తనము నిలువదు...

www.telugulyrics.org

తొలకరి మెరుపులా... ఉలికీ పడిన కలికి సొగసు..

కొండమ్మ కోనమ్మ మెచ్చిందిలే.. ఎండల్లో వెన్నెల్లు తెచ్చిందిలే.. ॥ 2 ॥

www.telugulyrics.org